

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 22 ఏప్రిల్ 2024 9 పేజీలు


# నేటి నుండి కొండగట్టు హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు

## - కాషాయమయం కానున్న కొండగట్టు

సూర్య మల్యాల

ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు (ముత్యంపేట)లో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు నేటి నుండి ఈ నెల 24 వరకు జరగనున్నాయి. దీంతో నేడు కొండగట్టు కాషాయం కానుంది.. కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు అంజన్న మాల ధరించిన స్వాములు పలు రాష్ట్రాల నుండి భక్తులు స్వాములు లక్షలాదిగావచ్చే అవకాశం ఉంది. ప్రతి ఏటాలక్షకు పైగా భక్తులు మాల ధరించిన స్వాములు ఆలయానికి వచ్చి దర్శనం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు తాగేందుకు మంచినీటి వసతి తో పాటు భక్తులు స్వాములు స్నానాలు చేసేందుకు కోనేరులో మంచినీటిని నింపారు.. (మిగతా 2లో)











# నన్ను ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు

## - బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ డిమాండ్

సూర్య రాజన్న సిరిసిల్ల

2లో





# యువత సివిల్ ర్యాంకర్లను ఆదర్శంగా తీసుకోవాలి

## - తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇవి వేణుగోపాల్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో



# పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు



## - చోద్యం చూస్తున్న అధికారులు..
## - పట్టణం నడిబొడ్డున అక్రమ నిర్మాణం
## - ముడుపుల కోసమే మౌనం...?
## - పరిశీలించకుండానే సంజాయిషీ లేఖలు

సూర్య మెట్‌పల్లి

అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తుల సంఖ్య పెరిగిపోతోంది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాల జోరు కనిపిస్తోంది. వీటికి తోడు పెంట్‌హౌజ్‌లు విరివిగా నిర్మించుకుం టున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్నారు. మున్సిపాల్టీకి మార్టిగేజ్ లేకుండా నిర్మాణాలు చేస్తూ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. భవిష్యత్తు అవసరాలకు, పార్కింగ్ కోసం స్థలం కొంతమేర వదలాల్సి ఉండగా సెట్‌బ్యాక్ ఎక్కడా కనిపించడం లేదు.

### అధికారుల పర్యవేక్షణ ఎక్కడ...?

వాస్తవంగా కొత్త భవనాలు నిర్మిస్తే మాస్టర్‌ప్లాన్ ప్రకారం కొంతమేర రోడ్డు వైపు స్థలాన్ని వదలాల్సి ఉంటుంది. అనుమతి తీసుకున్న భవనాలకు అనుమతి పత్రంలోనే సెట్‌బ్యాక్ (మిగతా 2లో)





# నన్ను ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు

**(మొదటి పేజి తరువాయి)**

తనను ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై కుట్రలు చేస్తున్నాయని, అందులో భాగంగానే నామినేషన్ల పర్వం ప్రారంభమైనా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని ఇంతవరకు ప్రకటించలేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దుమాల శ్రీకాంత్ తోపాటు 200 మంది అనుచరులు ఎంపీ బండి సంజయ్ సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ బండి సంజయ్ కాషాయ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి ముమ్మాటికీ బీఆర్ఎస్ ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. నాటి మంత్రి కేటీఆర్ తాను ప్రతిపాదించిన కొన్ని కంపెనీల వద్దే యార్న్ కొనుగోలు చేయాలని షరతు పెట్టడంతో అధిక ధరకు యార్న్ కొనుగోలు చేసిన నేతన్నలు పెద్ద ఎత్తున నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా యార్న్ కొనుగోలులో అక్రమాలపై విచారణ జరపాలని సవాల్ విసిరారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభం నేపథ్యంలో నేతన్నలు కలిసికట్టుగా పోరాటం చేయడంతో పాటు తాను దీక్ష చేస్తాననడంతో రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి హామీలను అమలు చేస్తానని ప్రకటించిందన్నారు. నేత కార్మికులకు ప్రభుత్వం బకాయి ఉన్న 271 కోట్లలో కేవలం 50 కోట్లు మాత్రమే విడుదల చేయడం కంటి తుడుపు చర్యని విమర్శించారు. మిగిలిన బకాయిలు కూడా వెంటనే విడుదల చేయాలని,లేదంటే నేతన్నల తరపున పోరాటం చేస్తానని బండి సంజయ్ ప్రకటించారు. రాముడంటే భక్తి ఉండాలి కానీ బీఆర్ఎస్, కాంగ్రెసోళ్లకు రాముడి పేరు వింటేనే భయం పట్టుకుందని వ్యాఖ్యానించారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అనేటోళ్లను ఏమనాలో ప్రజలే చెప్పాలన్నారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్న ఆయన,మహాలక్ష్మీ పథకం కింద మహిళల అకౌంట్లో నెలనెలా రూ.2500లు ఎందుకు వేయడం లేదని,4 వేల పెన్షన్, రైతు భరోసా, పేదలకు ఇండ్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ గుడిని మింగితే కాంగ్రెస్ గుడిలో లింగాన్ని కూడా మింగే టైపని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అరాచకాలపై, అవినీతి, అక్రమాలపై తనతోపాటు బిజెపి నాయకులు కొట్లాడి జైల్లోకి వెళ్లారని, తనపై 100కు పైగా కేసులు ఉంటే తమ నాయకులు ఒకొక్కరిపై 10కి తగ్గకుండా కేసులు ఉన్నాయని అన్నారు. తాము ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తే కాంగ్రెస్ కు ఓటేయడం ఎంత వరకు న్యాయమో ప్రజలు ఆలోచించాలని బండి సంజయ్ కోరారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్రం ఇచ్చిన నిధులతోనే సాధ్యమైందే తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదన్న బండి సంజయ్,ప్రజలు వాస్తవాలు గమనించి పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ విషయం తెలిసి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీని ఓడించేందుకు కుట్రలు చేస్తున్నారని, అందులో భాగంగానే నామినేషన్ల పర్వం ప్రారంభమైనా ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించలేదని విమర్శించారు. రానున్న ఎన్నికలు రాష్ట్రానికి సంబంధించిన ఎన్నికలు కావని దేశ భద్రతకు అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలు అని బండి సంజయ్ అన్నారు. కేంద్రంలో సుస్థిర ప్రభుత్వాన్ని నెలకొల్పిన నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచేందుకు తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. అంతకుముందు బండి సంజయ్ సిరిసిల్లలో జరిగిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధి,సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ రాణి రుద్రమ, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి బోయిన గోపి, ఎర్ర మహేష్, బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు బోలగం నాగరాజు, ఆడెపు భాస్కర్, బిజెపి నాయకులు ఆడెపు రవీందర్, బరకం లక్ష్మి నవీన్ యాదవ్ తోపాటు పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు

**(మొదటి పేజి తరువాయి)**

ఎంత వదలాలి అనే విషయం స్పష్టంగా ఉంటుంది. పట్టణ ప్రణాళిక అధికారులు నిర్మాణాలు పూర్తయ్యే వరకు పట్టించుకోకపో వడంతో ఆయా ప్రాంతవాసులకు రోడ్లు మరింత ఇరుకుగా మారుతున్నాయి. పట్టణంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు..

**- ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే....**

పట్టణంలోని పలు వార్డులలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవలసిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.. పట్టణంలోని పలు వార్డులలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పదుల సంఖ్య లో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. కొందరు పర్మిషన్ నిర్మాణం మరో విధంగా చేస్తున్నారు. ఈ క్రమంలోనే పట్టణ శివారులోని బ్రూక్లిన్ గ్రామర్ స్కూల్ వెనుక,వెంకట్రావ్ పేట్, ఆరపేట, మారుతి నగర్ లతో పాటు 8,9, 22, వ వార్డులలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా అక్రమ నిర్మాణాదారులపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు తమకేమి పట్టిందిలే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. పట్టణ శివారు వార్డులలో వేగంగా అభివృద్ధి జరుగుతున్న క్రమంలో అక్రమ



నిర్మాణాల పడగ మున్సిపల్ ను కాటేస్తుంది. ప్రధానంగా మున్సిపాలిటీలోని టీచర్స్ కాలనీ, రామాలయం టెంపుల్ ఏరియా, వికాస్ మాడల్ స్కూల్ ఏరియా, సాయి కృష్ణ థియేటర్ ఏరియా నుండి హనుమాన్ నగర్ వరకు అనుమతులకు మించి,సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఈ నిర్మాణాల పై స్థానికులు పిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోక పోవడం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి.

**- పట్టణ నడిబొడ్డున అక్రమ నిర్మాణం..**

పట్టణ నడిబొడ్డున బస్టాండ్ కు అతి సమీపంలో ఓ ప్రభుత్వరంగ సంస్థ కు చెందిన పాత భవనం డిస్మెంటల్ పర్మిషన్ లేకుండా డిస్మెంటల్ చేసి, ఎలాంటి అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టిన ఇప్పటి వరకు సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రతి నిత్యం మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను గుర్తించాల్సి ఉన్న ఆ దిశగా అడుగులు వేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

**- ముడుపుల కోసమేనా మౌనం..?**

మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు మౌనం వహించేది కేవలం ముడుపుల కోసమేనా అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత భారీ మొత్తంలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారంటే ఎంత పెద్ద మొత్తంలో ముడుపులు మూడుతున్నాయో అర్థం చేసుకోవచ్చని స్థానికులు అంటున్నారు. ముడుపుల కోసం పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాయకుండా అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**- నిర్మాణాలను పరిశీలించకుండా అధికారులకు లేఖలు..**

అక్రమ నిర్మాణాలపై ఉన్నత అధికారులకు ఎవరైనా పిర్యాదు చేసిన ఏదైనా వార్త పత్రికల్లో వార్త కథనాలు ప్రచురితమైన. అడిషనల్ కలెక్టర్, కలెక్టర్ లు మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులను వాటిపై వివరణ కోరితే ఆ నిర్మాణాలను పరిశీలించకుండా వాటిపై చర్యలు తీసుకోకుండానే, పరిశించింట్లు,చర్యలు తీసుకున్నట్లు సంజాయిషీ లేఖలు రాస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

# నేటి నుండి కొండగట్టు హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు

**(మొదటి పేజి తరువాయి)**

మూడు రోజులపాటు జయంతి ఉత్సవాలు జరగనున్న దృష్ట్యా ఆలయ ప్రాంగణమంతా సిబ్బందిచే చెత్తాచెదారం లేకుండాశు భ్రపరిచారు.. ఎండలు మండుతున్న దృష్ట్యా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా వసతులు ఏర్పాటు చేశారు. ఆరోగ్య సమస్యలు వస్తే ప్రాథమికంగా చికిత్స చేసేందుకు వైద్య సిబ్బందిని నియమిం చారు. స్వామి మాలదరణ ధరించిన స్వాములు మాల విరమణ చేసుకునేందుకు ప్రత్యేక టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రత్యేక గదులను ఏర్పాటు చేశారు. భక్తులు అంజన్నను దర్శించుకునేందుకు చలువ పందిళ్ళ కింద క్యూ లైన్ పద్ధతి పాటించే విధంగాపైపులను ఏర్పాటు చేశారు. కానీ చలువ పందిర్లు నామమాత్రంగానే వేయడంతో భక్తులు మండే ఎండలో ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది. హనుమాన్ జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తుల వాహనాల కోసంఆలయానికి కిలోమీటర్ దూరంలోనేప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండాట్రాఫిక్ తో ఇబ్బందులు లేకుండా పోలీసు సిబ్బందిని నియమించారు...

**భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశాం..**

కొండగట్టుకు వచ్చే అంజన్న మాల ధరించిన స్వాములు భక్తులకు ఎలాంటి ఇబ్బందికలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఆలయ ఈవో ఏ చంద్రశేఖర్ తెలిపారు.

# యువత సివిల్ ర్యాంకర్లను ఆదర్శంగా తీసుకోవాలి

**(మొదటి పేజి తరువాయి)**

యువత సివిల్ సర్వీసెస్ ర్యాంకర్లను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించా లని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇవి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. సివిల్ సర్వీసెస్ డేను పురస్కరిం చుకొని కరీంనగర్ మంకమ్మ తోటలోని తన నివాసంలో ఆదివారం సివిల్ ర్యాంకర్లకు ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు హాజరైన నం దాల సాయికిరణ్ (27వ), కొలనుపాక సహనల (729వ ర్యాంక్)ను ఆయన అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఇవి వేణుగోపాల్ ర్యాంకులు సాధించేందుకు దోహదపడ్డ అంశాలపై ఇష్టాగోష్టిగా వారితో చర్చించారు. రాజ్యాంగానికి లోబడి ఉద్యోగ వృత్తిని కొనసాగిస్తూనే సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలని సూచించారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నేటి యువత సన్మార్గంలో పయనిస్తూ తమ జీవిత లక్ష్యాలను చేరుకొని కీర్తి, ప్రతిష్టలను పొందాలని అన్నారు. గొప్ప వ్యక్తులను, సివిల్ ర్యాంకర్లను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి గల్లీ నుండి సివిల్ ర్యాంక్ లు సాధించి, ఎదగాలని ఆకాంక్షించారు. పుట్టిన గడ్డ గర్వపడేలా మరో పది మందికి ఆదర్శంగా నిలుస్తూ పేరు, ప్రతిష్టలు సంపాదించాలని తెలిపారు. ర్యాంకర్ల లక్ష్య సాధన అంశాలపై, వాళ్ళ కుటుంబ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పేద కుటుంబాల నుండి వచ్చిన వారైనప్పటికీ మొక్కవోని దీక్షతో వీరు ర్యాంకులు సాధించడం అభినందనీయమని కొనియాడారు. పేద, మధ్య తరగతి కుటుంబాల వారు కూడా నిరాశ చెందకుండా ఉన్నత విద్యాభ్యాసం చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చునని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి కే. వెంకటేష్, 14వ డివిజన్ కార్పొరేటర్ దిండిగాల మహేష్, న్యాయవాదులు ఉప్పల అంజనీప్రసాద్, ఏ.వి రమణ, ఏ. కిరణ్ కుమార్, ర్యాంకర్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మీలో ఒకడిని.. ఆశీర్వదించండి...



**-కాంగ్రెస్ కట్టు కథలు, పిట్టకథలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు**

**-బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**

**సూర్య-గోదావరిఖని:**

మీలో ఒకడిని.. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో తనను ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రజలను కోరారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని 42 డివిజన్ లో గల రాజన్నల సంఘం సభ్యులను కలిసి అనంతరం 36 డివిజన్ చంద్రశేఖర్ నగర్ (ఒరియా కాలనీ) వాసులను, విశ్రాంత ఉద్యోగాలు, తిలక్ నగర్ లో 80 మంది ఆటో యూనియన్ సభ్యులను కలిసి ఆయన వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టలదొరల్లా మాట్లాడినట్టే ఇపుడూ కూడా మాట్లాడి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని, ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పాలన ఎలా ఉంటుందో నాలుగున్నర నెలల్లో ప్రజలకు అర్థమయ్యిందని, కాంగ్రెస్ వారు ఎన్ని కట్టుకథలు, పిట్టకథలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కొప్పుల ఈశ్వర్ చెప్పారు. అబద్ధాలకు ఆస్కార్ అవార్డు లాంటిది ఎవరైనా ఇస్తే అది కచ్చితంగా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన మిగతా హామీలపై దృష్టి సారించాలని, రైతు రుణమాఫీపై ఇప్పటికే అనేక తేదీలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ప్రమాణం చేసి నయా నాటకాలు ఆడుతున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మొదటి నుండి మోసం చేస్తూ వస్తోందని, రెండు పర్యాయాలు ఇక్కడ ఎమ్మెల్యేగా మేడారం నియోజకవర్గం ఉన్న సమయంలో విశిష్ట సేవలు అందించిన తనను రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మరోమారు ఈశ్వర్ ప్రజలను అభ్యర్థించారు.

# వయస్సు శారీరానికే మనసుకు కాదు

## జెజ్జారం చంద్రకుమార్ రిటైర్డ్ హైకోర్టు జడ్జి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వయస్సు శారీరానికే కాని మనసుకు కాదని ఉమ్మడి రాష్ట్ర రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్ అన్నారు. అధివారం కరీంనగర్‌లో ఎస్‌బిఎస్ ఫంక్షన్ హాల్‌లో కరీంనగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ విశ్రాంత ఉద్యోగుల సహస్ర చంద్ర దర్శకులకు ( 80 సంవత్సరాలు దాటిన) వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గోన్న ఆయన మాట్లాడుతూ సద్గుణ సంపత్తి గలవారి జీవితాలు ఎల్లప్పుడూ సమాజానికి అనుసరణీయమే అన్నా రు. మహానుభావులు తమ చైతన్యశక్తిని సమా జానికి అందించాలన్నారు. ఎంత మితంగా మాట్లాడితే అంత మేలు జరుగుతుందన్నారు. తక్కువగా మాట్లాడినప్పుడు సత్యమే పలకగల మన్నారు. మితవాక్యం హితవాక్యం కావాలన్నారు. శరీరాలు అశాశ్వతాలని మనం చేసిన మంచి సమాజంలో శాశ్వతంగా నిలిచి ఉంటుందన్నారు. వోపా రాష్ట్ర కన్వీనర్ వేముల వాడ ద్రోణాచారి మాట్లాడుతూ మన జీవితం నాలుగు





దశలనూ అధిగమించి అంత్య కాలంలో రాలిపోవాల్సిందేనని కాని మనిషి జీవితం అర్ధాంతరంగా అర్ధరహితంగా ముగిసి పోకూడదన్నారు. మన జీవితాలు ఇతరులను చీకటి నుండి వెలుగుకు మళ్లించే మార్గదర్శకాలు కావాలన్నారు. వోపా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కట్ట విష్ణువర్ధన్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వహబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్‌మోహన్ ఆచార్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి, మొగ్గుంపూర్ విశ్వబ్రాహ్మణ కాలనీ అధ్యక్షులు గద్దె సత్యనారాయణతోపాటు యాస్వాడ అంజయ్య, బండ్ల శివప్రసాద్, వంగల అనోధరాచారి, ఎర్రోజు భీష్మాచారి, తిప్పర్తి అంజయ్య తదితరులు పాల్గోనగా సహస్ర చంద్ర దర్శకులు తిప్పర్తి ఆనందం నాగలక్ష్మి, సంగోజు రామక్రిష్టయ్య వజ్రమ్మ, శ్రీరామోజు చిరంజీవాచారి లలితాదేవి. కొత్తూరి శంకరయ్య సరోజ, గౌరీశంకర్ యశోద, వెంకటేశ్వర్లు రాజలక్ష్మి, వడ్లూరి వెంకటేశ్వర్లు చంద్రకళ దంపతులను ఘనంగా సన్మానించారు.

# ఘనంగా మంత్రి పొన్నం పెల్లి రోజు వేడుకలు

## - కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన జడ్పీటీసీ గీకురు రవీందర్



**సూర్య ‐చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలో హుస్నాబాద్ శాసనసభ్యులు రాష్ట్ర రవాణా, బిసీ సంక్షే మ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్– మంజుల గార్ల పెళ్లి రోజును మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై, జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్‌తో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లా డుతూ కుల, మత, ప్రాంతం, చిన్న వారి నుండి పెద్ద వారి వరకు వాళ్ళని గౌరవించడమే కాకుండా చాలా ఆప్యాయతగా పలకరించే మంచి మనసున్న ఈ పుణ్య దంపతులు ఇరువురుకి భగవంతుని ఆశీసులతో కలకాలం నిండునూరేళ్ళు, ఆయురారోగ్యాలతో ఉండాలని, భగవంతుని ఆశిష్శులతో ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాల ని కోరుకుంటు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో పోటు మల్లారెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, బెజ్జంకి అంజయ్య, కవ్వంపల్లి సంజీవ్, జిల్లెల్ల రమేష్, పోతర్ల శివాంజనేయులు, గూళ్ళ రాజు, చౌదరి మొండయ్య పాల్గొన్నారు.

# నూతన సర్వాయి పాపన్న జిల్లా కమిటీ ఎన్నిక

**సూర్య, వీణవంక**



సర్వాయి పాపన్న రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కరీంనగర్ లోని సర్వాయి పాపన్న ఆఫీసులో నూతనంగా సర్వాయి పాపన్న జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షునిగా కరీంనగర్ రూరల్ మండలానికి చెందిన ముత్యం శంకర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కాగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీణవంక మండలానికి చెందిన దోమ్మటి రాజమల్లు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా జమ్మికుంట మండలానికి చెందిన పల్లెర్ల కొమురయ్య గౌడ్, చిగురుమామిడి మండలానికి చెందిన బుర్ర పరశురాం గౌడ్, జిల్లా గౌరవ అధ్యక్షులుగా హుజురాబాద్ మండలానికి చెందిన పంజాల రామ్ శంకర్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్వాయి పాపన్న రాష్ట్ర అధ్యక్షులు కోడూరు పరుశురాములు గౌడ్, సంఘం వ్యవస్థాపక సభ్యులు గణగాని సత్యనారాయణ గౌడ్, సంపునూరి మల్లేశం గౌడ్ పాల్గొన్నారు. అదే విధంగా జిల్లాలోని 16 మండలాలకు చెందిన సంఘం అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ ధృవపత్రాలు సృష్టించి భూమిని తిరిగి ఆక్రమించినందుకు గాను నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

## - ఇద్దరిని అరెస్టు చేసి జైలుకు తరలింపు

## - కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన తెల్ల రాజయ్య (54), తండ్రి బక్కయ్య, పవర్ లూమ్ నందు కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కరీంనగర్ తీగలగుట్టపల్లి లోని సర్వేనెంబర్ 233/E నందు గల ప్లాట్ నెంబర్ 16, తూర్పు ముఖముగా 50 ఫీట్ల వెడల్పు రోడ్డు కలిగిన 293.33 చదరపు గజాల స్థలాన్ని 2003 సంవత్సరంలో మూల గౌరా రెడ్డి వద్ద కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకొని వున్నాడు. ఇదిలా ఉండగా మూల గౌరా రెడ్డి మరణానంతరం అతని కొడుకైన A1.మూల తిరుమలరెడ్డిగతంలో తమకు విక్రయించిన తమ ప్లాట్లకు గల 50 ఫీట్ల రోడ్డు వారికి చెందిందేనని, దానిని ఆక్రమించి రెండు ప్లాట్లుగా విభజించి తిరుమల రెడ్డి తల్లి అయిన A4) మూల వీరమ్మ (మూల గౌరా రెడ్డి భార్య) పేరిట తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి దానిని A3) మూల సూర్య ప్రకాష్ రెడ్డి, తండ్రి మూల తిరుమల రెడ్డి A2)లంక శేఖర్ లకు విక్రయించినట్లుగా తప్పుడు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు సృష్టించడమే గాక వాటి ఆధారంగా గోడను సైతం సృష్టించారని విచారణ జరిపి న్యాయం చేయాలనీ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన కరీంనగర్ రూరల్ పోలీసులు, బాధితుడు ఫిర్యాదులో తెలిపిన విషయాలు నిజమేనని తేలినందున నలుగురిపై ఐపీసీ 420, 467, 468, 471 120–బి r/w 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, అందులో A1,A2 గా ఉన్న మూల తిరుమలరెడ్డి (53), తండ్రి మూల గౌరా రెడ్డి, లంక శేఖర్(52) తండ్రి పోచయ్య లను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరచగా కేసును పరిశీలించిన గౌరవ మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా ని కరీంనగర్ ఏ ప్రదీప్ కుమార్ నిందితులిద్దరినీ కరీంనగర్ జైలుకు తరలించారు.

# అమెరికాలో హుజురాబాద్ వాసి మృతి

**సూర్య, హుజురాబాద్**



అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ పట్టణానికి చెందిన ముక్క నివేష్ (20) అనే యువకుడు మృతి చెందాడు. మృతుడు నివేష్ హుజురాబాద్ పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ ముక్క కృష్ణ మూర్తి మనువడు. డాక్టర్ నవీన్, డాక్టర్ స్వాతిల కుమారుడు. వివరాల్లోకి వెళితే.... ముక్క నివేశ్ గత సంవత్సరం జనవరిలో ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ చేయడానికి అరిజోనా రాష్ట్రం లోని ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీలో జాయిన్ అయ్యాడు. ప్రస్తుతం నివేశ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం రోజు మాదిరిగా కళాశాలకు వెళ్లి తిరిగి కారులో వస్తుండగా వెనుక నుంచి వచ్చిన కారు బలంగా ఢీ కొనడంతో నివేష్ తో పాటు తన సహచర విద్యార్థి గౌతమ్ సైతం మృతి చెందినట్లు నివేష్ తల్లిదండ్రులు నవీన్, స్వాతి లు తెలిపారు. సంఘటన పై అరిజోనా పోలీసులు సమాచారం అందించడంతో తదుపరి చర్యల కోసం ముక్క డాక్టర్ల అభిమానులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. నివేష్ మృతి పట్ల హుజురాబాద్ లోని పలువురు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.





# హనుమంత వాహనంపై ఊరేగిన రాములోరు

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సీతా సమేత రాముల వారిని మేళ తాళాలు, భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాలు, పండితుల వేద మంత్రోత్సవాల మధ్య హనుమంత వాహన సేవ ను నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి వారిని ప్రధాన మందిరం చుట్టూ ఊరేగించారు. ఈ మహత్తర సన్నివేశంలో పాల్గొనడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగింది. హనుమంత వాహన సేవలో సీతా సమేత శ్రీరామచంద్రమూర్తిని చూసిన భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల సుధాకర్, ఆలయ అర్చకులు రామాచార్యులు, వంశీధరాచార్యులు, నవీన్ శర్మ, జూనియర్ అసిస్టెంట్లు, భక్తులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ప్రణవ్ బాబు పరామర్శ

**సూర్య, హుజురాబాద్**



అమెరికా లో ఆరీజోనా రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హుజురాబాద్ కు చెందిన ప్రముఖ వైద్యుడు ముక్కా కృష్ణమూర్తి మనవడు, డాక్టర్ నవీన్, స్వాతిల కుమారుడు ముక్కా నివేష్ (20) మృతి చెందడంతో ఆదివారం రాత్రి డాక్టర్ కృష్ణమూర్తి కుటుంబాన్ని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. ప్రణవ్ బాబు సందర్శించి పరామర్శించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువ ఇంజనీర్ మృతి చెందడం పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మూగల రాజిరెడ్డి, కొల్లూరు కిరణ్, విజయ్ కుమార్, శ్రీనివాస్ యాదవ్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# బావిలో పడి వృద్ధుడు మృతి

**సూర్య, వీణవంక**



బహిర్భూమికి వెళ్లి వృద్ధుడు మృతి చెందిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది వివరాల ప్రకారం.... వీణవంక మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బొంగోని పోశయ్య(73) తండ్రి రామయ్య గౌడ్ శనివారం రాత్రి బహిర్భూమికి వెళ్లి చాలాసేపటి వరకు తిరిగి ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు అనుమానంతో వెతకగా ఇంటికి దగ్గరలో గల పొలం గట్టు పైన చెప్పులు, చేతి కర్ర కనబడగా అనుమానంతో పక్కనే గల బావిలో పాతాళగరియాతో వెతకగా రాత్రి గంటలకు 12 గంటలకు పోశయ్య శవం ను బయటకు తీశామని తెలిపారు. మా తాత మతిస్థిమితం సరిగా లేక బహిర్భూమికి వెళ్ళగా ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోయాడని అని మృతుని మనవడు బొంగోని శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

# బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం

**సూర్య, హుజురాబాద్ రూరల్:**

ఇటీవల మృతి చెందిన తమ బాల్య మిత్రుని కుటుంబానికి స్నేహితులంతా కలిసి పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన వేల్పుకొండ రమేష్ మృతిచెందగా అతనితో సింగపూర్ లో చదువుకున్న బాల్యమిత్రులు 10,000 రూపాయలను రమేష్ కుటుంబ సభ్యులకు అందజేసి స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బైరి కృష్ణ, మహేందర్, రాజేందర్ రెడ్డి, రాజశ్రీ, శ్రీకాంత్, శ్రీధర్, కృష్ణ, కవిత, జ్యోతి, రవళి, పద్మ, సురేష్, సునీత, మంజుల, వనిత, సాగరిక, సుదీష్ణ, లత, పుణ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ యూత్ నాయకులు

## - సువిన్ యాదవ్..

**సూర్య, బోయినపల్లి**



గంగాధర మండల కేంద్రంలోని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరిన బోయినపల్లి మండలం చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకులు సువిన్ యాదవ్.. సువిన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ఓటింగ్ అవగాహన

**సూర్య -కోరుట్ల**

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచనల మేరకు కోరుట్ల డివిజన్ కేంద్రంలోని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో సీనియర్ సిటీజేన్లకు, పెన్షనర్లకు ఆదివారం ఓటింగ్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా 85 ఏళ్ళు నిండిన వయోధికులకు ,40 శాతం పై బడిన అంగవైకల్యం ఉన్న వారికి ఇంటి నుంచే ఓటింగ్ సౌకర్యం ఉందని, ఫారం 12 డి ద్వారా దరఖాస్తు చేసుకొని 100 శాతం సద్వినియోగం చేసుకో వాలని సూచించారు..గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఇంటి



నుంచే ఓటు కార్యక్రమంను తగు సౌకర్యాలు కల్పించి, పకడ్బం దీగా అమలు చేసిన విషయాన్ని వివరించారు. 100 శాతం ఓటింగ్ చేయాలని ఎలాంటి ప్రలోభాలు లేకుండా భయం లేకుండా భేద భావం లేకుండా ఓటు వేయాలని, ఓటు అనేది ఓటర్ వజ్రాయుధమని,ఓటు విలువను గుర్తించుకొని ప్రతి ఒక్కరు ఓటు వేసేట్లు తమ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్ల డివిజన్ల, మండల, గ్రామాల ప్రతినిధులకు సూచనలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి కృషి చేసిన సీనియర్ సిటీజేన్లను,పెన్షనర్లను హరి ఆశోక్ కుమార్ సన్మా నించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దిన్ ,కోశాధి కారి నల్ల లక్ష్మీ నారాయణ, రాజయ్య, లక్ష్మీకా ంతం, అల్లూరి బాపురెడ్డి,గంగారాం శనిగా రపు చిన్న మల్కయ్య, గోపం శ్రీరాములు, కోరుట్ల, కథలా పూర్, మేడి పల్లి మండలాల సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

**-ఎంపిటిసి రంగు తిరుపతి**

**సూర్య వెల్గటూర్**



గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయడం అభినందనీయమని చెగ్యాం ఎంపిటిసి రంగు తిరుపతి అన్నారు. శివ కృష్ణ మల్టిస్పెషలిటీ హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం చెగ్యాం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎంపిటిసి రంగు తిరుపతి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ అస్పత్రులలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను అందిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలన్నారు.ఉచిత వైద్య శిబిరం లో దాదాపు 200వందల మందికి బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించినట్లు హాస్పిటల్ వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలేటి తిరుపతి రెడ్డి, అయిట్ల రవి, దానిశెట్టి బుచన్న, చొప్పదండి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఉపాధ్యక్షునిగా గంగుల మనోజ్

**సూర్య ఇబ్రహీంపట్నం**



భారతీయ జనతా పార్టీ ఇబ్రహీం పట్నం మండల బీజేవైఎం ఉపాధ్య క్షునిగా గంగుల మనోజ్ ను నియమిచడం జరిగింది. ఇబ్రహీం పట్నం బీజేపీ మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి మాట్లాడుతూ మండలం లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని మూడో సారి ప్రధాన మంత్రి ని చేసుకోవాలని మోడీ 10సంవత్సరలలో చేసిన అభివృద్ధి గురించి ప్రజల కు వివరించాలి అని అన్నారు. కార్యకర్తలు ఈ పార్లమెంట్ ఎన్నికల లో కష్టపడి పని చేయాలి అని అన్నారు యువత మోడీ కోసం పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పంతగి వెంకటేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి, ఓబీసీ మోర్చా కార్యదర్శి గోపాల్,ఉపాధ్యక్షులు తిరుమల చారి, కార్యదర్శి దేవన్న,బీజేవైఎం అధ్యక్షులు నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, SC మోర్చా అధ్యక్షులు సురేష్,శక్తి కేంద్రం ఇంచార్జి నరేష్,బూత్ అధ్యక్షులు కౌడ్ రమేష్, మల్లేష్, మహేష్, స్వామి తదితర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ చిట్నేని రఘును పేరామర్శించిన. ఖుతుబోద్దిన్ పాషా..

**సూర్య మెట్‌పల్లి**



నిత్యసాయి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రఘు తండ్రి చిట్నేని కిషన్ రావు ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఆదివారం మెట్‌పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా, ఉపాధ్యక్షులు మిర్జా ఫరూక్ అలీ బేగ్ లు డాక్టర్ రఘు ను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట ముస్లీమ్ నాయకులున్నారు.

## బిజెపి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్ర ఇంచార్జ్ లు ,ముఖ్య కార్యకర్తల సమావేశం కోరుట్ల పట్టణ ఎన్ని కల ఇంచార్జ్ వడ్డేపల్లి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్య ంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో వడ్డేపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ అభివృద్ధి పథకాలను ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించాలని మార్గనిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్,కౌన్సిలర్లు మడవేని నరేష్,పెండం గణేష్,జిల్లా అధికార ప్రతినిధులు తిరుమాల వాసు,కస్తూరి లక్ష్మీనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేని మహేష్,సీనియర్ నాయకులు జక్కుల జగదీశ్వర్, బీజేపీ జిల్లా కార్యదర్శి సాడిగ మహేష్,ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్,ఇట్యాల నవీన్,బీజేవైఎం అధ్యక్షులు కలాల సాయిచంద్ శక్తి కేంద్ర ఇంచార్జ్ లు,చిరుమల్ల ధనుంజయ్,మాసం ప్రసాద్,ముల్క ఆంజనేయులు,రాగంశెట్టి సాయి కృష్ణ,గుద్దేటి రాజేందర్,ఎర్ర రాజేందర్ లు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డిని గెలిపించాలని వార్డుల్లో ప్రచారం



**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని 45వ వార్డులో ఆదివా రం నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా కొత్త కుపన్ కోసం ఆన్లైన్ మూసివేసారని తెలిపారు. బీడి పెన్షన్ లు నిలిపివేశారని పేర్కొన్నారు. కొత్త కూపన్ కు అవకాశం ఇచ్చి బీడి పెన్షన్లు యధావిధిగా కొనసాగించాలని కార్మికులు కోరారని తెలిపారు. వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చారని,రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఇంకా ఎన్నో పథకాలు, అభివృద్ధి పనులు చేసి తీరుతారని తెలిపారు. ఈసారి ఎంపీగా జీవన్ రెడ్డిని గెలిపిస్తే జగిత్యాల పట్టణానికి తిరుపతి వరకు రైల్వే సౌకర్యం కల్పిస్తారని అన్నారు. పాస్ పోర్ట్ కార్యాలయం లేక ఈ ప్రాంత ప్రజలు అనేక మంది ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా జిల్లా కేంద్రంలో పాస్ పోర్టు ఆఫీసు, బీడి కార్మికుల కోసం ఈ పి ఎస్ ఆఫీసు ఏర్పాటు చేస్తారని తెలిపారు. జీవన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చారని, రాబోయే కాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి వెల్లడించారు.

## వీర హనుమాన్ విజయయాత్రను విజయవంతం చేయాలి

**సూర్య మెట్‌పల్లి**

ఈ నెల 22వ తేదీ సోమవారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వీర హనుమాన్ విజయయాత్రను విజయవంతం చేయాలని విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పొహార్ తుకారాం, ప్రఖండ కార్యదర్శి మట్టి భాస్కర్, పట్టణ కార్యదర్శి వేములవాడ రాజశేఖర్ లు కోరారు. ఈ విజయయాత్ర కార్యక్రమం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని ఆరపేట శివాలయం నుండి ప్రారంభమై అయ్యప్ప దేవాలయం వరకు కొనసాగుతుందని. హనుమాన్ దీక్ష పరులు, రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు





**సూర్య కోరుట్ల టౌన్**

కోరుట్ల పట్టణం బస్టాండ్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం జరుగు ఆంజనేయ స్వామి జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ధ్వజారోహన కార్యక్రమం, యజ్ఞము నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో అర్చకులు ఉద్దండి శ్యాంసుందర్, శ్రీధర్, శ్రీకాంత్, ఆలయ ఈవో విక్రం, ఆలయ జూనియర్ అసిస్టెంట్ వేడివెల్లి నరసయ్య, ఆలయ కమిటీ సభ్యులు గుంటుక జ్ఞానేశ్వర్ గాండ్లోజీ రాజయ్య,అన్నం హరీష్, ముదిగొండ మనోజ్, హర్షనపెల్లి రాములు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## కంటి చూపును కాపాడుకోవాలి

**- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



ప్రతి ఒక్కరూ కంటి చూపును కాపాడుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగి త్యాల పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్కు చెందిన పావని కంటి ఆసుపత్రిలో ఆపి, రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నియోజక వర్గానికి చెందిన 20 మందికి నిరుపేదలకు ఎమ్మెల్యే ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. అనంతరం వారికి ఉచిత కళ్ళ అద్దాలు, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్, మాజీ సర్పంచ్ రమణ రావు,మాజీ ఏ యం సి డైరెక్టర్ తిరుపతి గౌడ్,ఆసుపత్రి సిబ్బంది, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి జాతర ఉత్సవాలలో పాల్గొన్న జువ్వాడి

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణ అనుబంధ గ్రామమైన ఎకిన్ పూర్ లో ఆదివారం శ్రీ మల్లన్న స్వామి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జువాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని మల్లికార్జున స్వామి వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతంరాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మేకల నరసయ్య, మాజీ సర్పంచ్ వెంకటి, బన్న రాజేష్, లక్ష్మణ్ ,మహేందర్ పాల్గొన్నారు.

## నేడు జీవన్ రెడ్డి నామినేషన్ దాఖలు

**- హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేయనున్నారు. ఉదయం 10 గంటలకు నిజామాబాద్ లో నామినేషన్ కార్యక్రమం ఉంటుందని జీవన్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారు. నామినేషన్ పత్రాలను నిజామాబాద్ కలెక్టర్ కార్యాల యంలో అందజేస్తారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కార్మిక, కర్షక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని పార్టీ శ్రేణులు కోరారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం ప్రచారసభలో సీఎం పాల్గొననున్నారు. ఇదిలా ఉండగా జీవన్ రెడ్డికి మద్దతుగా నిజామాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని వివిధ నియోజక వర్గాల నుండి పెద్ద సంఖ్యలో రైతు ప్రతిని ధులు, గల్ఫ్ కార్మిక సంఘాల ప్రతినిధులు నిజామాబాద్ తరలివెళ్లేందుకు సన్నద్ధమవుతున్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
సోమవారం 22 ఏప్రిల్ 2024



# ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు..

**- సరిచేయాలని గ్రామస్థుల ఆందోళన**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని పెద్ద బొంకూర్ గ్రామ పరిధి లోని దస్తగిరిపల్లి వద్ద రోడ్డు పై విద్యుత్ వైర్లు ఉన్న అధికారుల ముందు చూపు లేకుండా డబుల్ రోడ్డు పనులు చేయడంతో కరెంట్ తీగలు కిందకు వచ్చి ప్రమాద కరంగా ఉన్నాయని గ్రామస్థులు ఆందోళన చేశారు. నిత్యం వాహనాల రాకపోకల తో రద్దీగా ఉండే రోడ్డు భారీ వాహనాలు వచ్చినపుడు వాటికి తగిలి తెగిపడితే ఎలా అని .. ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. రాత్రి సమయంలో వాహనాలు వెళ్లి తెగి పడితే చూడగుండ



బయటకు వస్తే ఎలా అని ప్రశ్నించారు. ముందస్తుగానే సరి చేసి మట్టి, కంకర పోసి చేయాల్సిన రోడ్డు పనులు నిర్లక్ష్య వైఖరి తో ఇష్టానుసారంగా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వాహనాలు తగలడం వలన నిత్యం కరెంట్ పోతూ రావడం ఎలక్ట్రికల్ వస్తువులు కూలర్ లు, ఫ్యాన్లు , ఫ్రిడ్జ్ లు ,లైట్ లు కాలిపోతున్నాయని అన్నారు. విద్యుత్ అధికారులు , ఆర్ అండ్ బి అధికారులు, రోడ్డు కాంట్రాక్టర్ తక్షణమే స్పందించి త్వరగా ఎత్తుగా పోల్స్ వేసి వాహనాలకు కరెంట్ వైర్ లు తగులకుండా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి శ్రీనివాస్, బూర్ల కొమురయ్య, మొగుసాల అశోక్ రెడ్డి, చిట్టవెన వినోద్ కుమార్, బైరీ సత్తయ్య, కొండి రవి, పర్ష మల్లేశం, సత్యనారాయణ రెడ్డి,వెంగళ రాజయ్య, బడిపెల్లి కుమార్, సాగర్ ,గుండు రాజు పాల్గొన్నారు.

## సిటూ క్వార్టర్‌లలో వాటర్ ట్యాంక్ లతో ఇబ్బందులు

**- ప్రతి క్వార్టర్ కి విడిగా ట్యాంక్ లు బిగించండి - విన్నవిస్తున్న ఉద్యోగులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ -3 డివిజన్ సెంటినరీ కాలనీ సీ-2 క్వార్టర్లలో వాటర్ ట్యాంకు లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీ-2లో 202 క్వార్టర్ లు ఉన్నాయి. ఒక్కొక్క బ్లాక్ లో ఒక్కొక్క తీరు నీటి నిర్వహణ ఉంది. కొన్ని బ్లాక్ లో ఒక్కొక్క క్వార్టర్ కు సింటెక్స్ ట్యాంక్ పెట్టారు. ఈ క్వార్టర్లలో నీటి ఎద్దడికి ఇబ్బందులు ఉండదు. కొన్ని క్వార్టర్‌లలో ఒక్కో బ్లాక్‌లో పైన కలుపుకొని నాలుగు క్వార్టర్ లు కలుపుకొని ఒక వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. ఈ క్వార్టర్లలో ఒక్కరు నల్ల మర్చిపోయి విప్పి పోతే , ట్యాంక్ పూర్తిగా ఖాళీ అవుతుంది. దీంతో నాలుగు క్వార్టర్ల లోని వారు ఇబ్బంది పడుతున్నారు. వీరికి ప్రత్యేక వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయకపోతే ఈ వేసవిలో మరింత ఇబ్బంది ఎదుర్కొనే అవకాశం ఉంది. కొందరు ఉద్యోగులు స్వతహాగా వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసుకున్నారు. ఏది ఏమైనా ఆర్జీ -3 జీ.ఎం నరేంద్ర. సుధాకర్ రావు ఈ సమస్య పైన దృష్టి సారించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## ఉన్నత విద్యలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సేవలు శ్లాఘనీయం

**- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం కో ఆర్డినేటర్ కర్నాటి కృష్ణ**

**సూర్య మంథని**



ఉన్నత విద్యలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సేవలు శ్లాఘనీయమని విద్యాలయ కో ఆర్డినేటర్ కర్నాటి కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని అభ్యాసకుల సహాయ కేంద్రంలో నిర్వహించిన పరిచయ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ఈవిధంగా పేర్కొన్నారు. రెగ్యులర్ గా విద్యను అభ్యసించ లేని విద్యార్థులకు అవసరమైన ఉన్నతవిద్యను అందించడంలో డా. బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం చేసే కృషి అశేషమైనదని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశంపొందిన విద్యార్థులకు యూనివర్సిటీ కి సంబంధించిన అడ్మిషన్ ప్రక్రియ, అకాడమిక్ క్యాలెండర్ నమూనా, పరీక్ష పత్రాలు, ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తిరుపతి, మానస, అమర్నాథ్, సెంటర్ సిబ్బంది రాజు, సురేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై లారీలు నిలపడంతో.. ఆర్టీసీ బస్సుకు కొంచెంలో తప్పిన పెను ప్రమాదం.

**- ముత్తారంలో ఇసుక డిడిల కోసం నడి రోడ్డుపై లారీల నిలిపివేత**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలో మంథని-ఓడేడు ప్రధాన రహదారిపై లారీలు నిలపడంతో ఆర్టీసీ బస్సుకు కొంచెంలో తప్పిన పెను ప్రమాదం. ముత్తారం మండల కేంద్రంలోని తాహశిల్దార్ కార్యాలయం సమీపాన ప్రధాన రహదారి పైనే ఇసుక డీడీల కోసం లారీలు రోడ్డుపై నిలిపివేయడంతో ఓడేడు నుంచి గోదావరిఖని వేళుతున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి లారీని ఢీ కొట్టాడు. ఆ సమయంలో ఆర్టీసి బస్సు వెనకాల మంది లేకపోవడంతో పాటు రోడ్డుపై ప్రయాణికులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. రోడ్డుకు పక్కనే ఉన్న వారు ప్రధాన రహదారి పక్కన ఇసుక డిడి లు తీయకుండా, లారీలను రోడ్లపై నిలపకుండా కట్టడి చేయాలని పోలీసులను కోరుతున్నారు. ఇప్పటికే లారీల బాధలను భరించలేకపోతున్నామని, ఈ డీడీల పేరిట ప్రధాన రహదారిపై లారీలు నిలిపి వేయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని గ్రామస్తులు ఆవేదనతో తెలుపుతున్నారు.

## ప్రమాదవశాత్తు కారు బోల్తా...

**- ఇద్దరికి గాయాలు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని పెద్దకల్వల కు చెందిన వారి వివాహం బసంత్ నగర్ లో జరుగగా వారి వివాహ వేడుకకు హాజరై ఇంటికి తిరిగి వస్తుండగా అందుగులపల్లి వద్ద ప్రమాదవశాత్తు కారు బోల్తా పడింది. పెద్దకల్వల గ్రామానికి చెందిన ఉప్పు సాగర్, ఇంకొక వ్యక్తి గాయాల లయ్యాయి. వారిని వెంటనే బంధువులు పెద్దపల్లి ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలించారు.

## ఆటో సమస్యల సాధనకై కార్యాచరణకు సిద్ధమైన యూనియన్ నాయకులు డ్రైవర్లు

**సూర్య మంథని**



ఆటో సమస్యల సాధనకై ఈ నెల 24న ఎమ్మార్వో కు వినతి పత్రం, 26న కలెక్టర్ కు వినతి పత్రం, 28న శాసనసభ్యులకు వినతి పత్రం అందజేసే కార్యక్రమాలను విజయ వంతం చేయాలని యూనియన్నాయకులు పిలుపునిచ్చారు. కమాన్ పూర్ మండలం, రామగిరి మండలం, మంథని మండలంలోని ఆటో డ్రైవర్లను, యూనియన్ నాయకులను కలిసి మాట్లాడారు. అలాగే ఆటో బతుకులు 100 ఎపిసోడ్ల సీరియల్ ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, అధికార ప్రతినిధి దార మధు మరియు ఆటో బతుకులు సీరియల్ టీం సభ్యులు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ నుండి జరుగు 17 పార్లమెంట్ స్థాయి సదస్సులను విజయవంతం చేయాలని, మే 9న మహబూబాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి బహిరంగ సభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మట్ట నరసయ్య, యాసిన్, రమేష్, పాలపుల్ల ప్రసాద్, దాసరి నవీన్, కట్ల సతీష్, తుంగల రాజు, తోటపల్లి సంతోష్, తుంగల శ్రీనివాస్, బుడిది విష్ణు, సలీం, ఖదీర్, బుక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హెచ్.సీ.ఏ క్రికెట్ క్యాంపు కి సెంటినరీ కాలనీ విద్యార్థులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ కి చెందిన పలు పాఠశాలల విద్యార్థులు క్రికెట్ క్యాంపు కి ఆదివారం తరలి వెళ్ళారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్.సి.ఏ) ఆద్వర్యం లో ప్రతి జిల్లా లో ఒక సమ్మర్ క్రికెట్ క్యాంపు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా పెద్దపల్లి జిల్లా కి చెందిన క్యాంప్ ని గోదావరిఖని జిఎం కాలనీ గ్రౌండ్ లో ఏర్పాటు చేశారు. హెచ్.సి.ఏ అధ్యక్షుడు అర్షనపల్లి జగన్ మోహన్ రావు, కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగమరావు , ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, ఆధ్వర్యంలో కోచ్ కిరణ్ కుమార్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. సెంటినరీ కాలనీ కి చెందిన పల్లె సాక్షిత్ రావు, వరుణ్, హర్షవర్ధన్, విన్ను, శశాంక్, అర్జున్ రాజ్,జాగృత్, లక్ష్మి రాజ్, సాత్విక్, ఆవేజ్ బేగ్ ఈ క్యాంప్ లో శిక్షణ కి వెళ్ళారు. మే 20 వ తేదీ వరకు క్యాంప్ ను గోదావరి ఖని లో నిర్వహిస్తారు.

## పొలంలో కొండ చిలువ హతం

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ పట్టణంలోని నీరుకుల్ల రోడ్ సమీపాన పొలాలు కోస్తున్న తరుణంలో దేశెట్టి సత్యనారాయణ చెందిన పొలంలో కొండచిలువ హల్ చల్ చేసింది. రైతు సత్యనారాయణ కొడుకు దేశెట్టి వెంకటేష్ వెంటనే స్పందించి కొండ చిలువ ను గడ్డపారతో పొడిచి గొడ్డలితో నరికి చంపడంతో చుట్టు ప్రక్కల రైతులు ఊపిరి పీల్చు కున్నారు.

## ధరిత్రి సంరక్షణకు ప్రతి ఒక్కరూ ఉధ్యమరూపేణా కృషి చేయాలి

**సూర్య మంథని**



ధరిత్రి సంరక్షణకు ప్రతి ఒక్కరు ఉద్యమ రూపేనా కృషి చేయాలని మంథని విద్యార్థి యువత ఆధ్వర్యం లో నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు పిలుపు నిచ్చారు. మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కార్యక్రమంలో మాట్లాడు తూ ధరిత్రి విశిష్టత దాని సంరక్షణ గూర్చి విశదీకరించారు. సామాజిక శ్రేయోహితులు రామాడుగు మారుతి సభాధ్యాక్షులు గా ప్రసంగిస్తు లోప భూయిష్టంగా ఉన్న కాలుష్య కోరల చెర నుండి భూమికి విముక్తి కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ సిటిజన్ తాటి బుచ్చయ్య గౌడ్ మాట్లాడుతూ ధరిత్రి ప్రకోపిస్తే ప్రాణకోటికి వినాశనమని, కొన్ని భూకంపాల వలన చేదు నిజాలను చవి చూసామన్నారు . ఈ నేపథ్యంలో ప్రకృతి సహజత్వ సంరక్షణకు గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమ స్పూర్తికి ప్రాచుర్యం కలిగించాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో గాయకులు సర్వ చిన్న బాపు పర్యావరణం ప్రకృతి పై గానం చేశారు.

## క్రైస్తవులు బైబిల్ చదువుతూ ప్రార్థనలు చేస్తూ దేవునితో సంబంధం కలిగి ఉండాలి

**- క్రైస్తవ దైవజనులు డాక్టర్ జాన్ పాల్**

**సూర్య మంథని**



క్రైస్తవులు బైబిల్ చదువు తూ ప్రార్థనలు చేస్తూ దేవునితో దగ్గరి సంబంధం కలిగి ఉండాలని విశాఖపట్నం నుండి వచ్చిన దైవజనులు డాక్టర్ జాన్ పాల్ అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో జరిగిన మూడు రోజుల వార్షికసభల్లో పాల్గొని వాక్యోపదేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి కోసం ఎల్లప్పుడూ ప్రార్థనలు చేస్తూ ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ వల్లూరి ప్రభాకర్, మహేష్, అజ్మీర దయ రాజు, మంథని మార్కు, కలువల సామెల్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసెఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, దాసరి సదానందం, రామగిరి కుమార్, ఈర్ల సదానందం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్లోని సినిమా కళాకారులు చిత్రరంగంలో రాణించాలి

- పైలం పిలగా మూవీ యూనిట్ కు అభినందనలు

- పైలం పిలగా సినిమా పాటల విడుదల సందర్భంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



హనుమాన్ జయంతి సందర్భంగా పైలం పిలగా సినిమా యూనిట్ చిత్రంలోని హనుమాన్ అనంతం జై చిరంజీవ పాటను ఆదివారం కరీంనగర్ లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని యువత, సినీ కళాకారు లందరూ తెలుగు సినిమా రంగంలో రాణించా లని ఆకాంక్షించారు.తెలంగాణ యాస భాష సంస్కృతి తెలుగు సినిమా కి ట్రెండ్ గా మారిందని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ సినిమా రంగం లో తమ సత్తా చాటాలన్నారు. 'పైలం పిలగా ' సినిమా వంద శాతం పూర్తిగా కరీంనగర్ లోనే షూటింగ్ జరుపుకోవడం , ఈ సినిమా నిర్మాత, దర్శకుడు, హీరో కరీంనగర్ వాసులే కావడం సంతోషకర విషయమన్నారు. హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ నిర్మాణంలో రామకృష్ణ బొద్దుల, ఎస్.కె . శ్రీనివాస్ నిర్మాతలు గా ,ఆనంద్ గుర్రం దర్శకత్వం వహించిన పైలం పిలగా చిత్రం పెద్ద సక్సెస్ కావాలని ఆకాంక్షించారు. మూవీ యూనిట్ కు, చిత్రంలో పనిచేసిన నటీనటులందరికీ బండి సంజయ్ ఈ సంద ర్భంగా అభినందనలు తెలియజేశారు. చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ పైలం పిల్లగా మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. హాస్య భరిత వ్యంగ చిత్రంగా పైలం పిలగా అతి త్వరలో రిలీజ్ కానుందన్నారు. మూవీలో వెబ్ సిరీస్ ఫేమ్ సాయి తేజ హీరో గా, పరేషాన్ ఫేమ్ పావని కారణం హీరోయిన్ గా నటించారని, ఇంకా ఈ చిత్రంలో డబ్బింగ్ జానకి, చిత్రం శ్రీను, మిర్చి కిరణ్ తదితరులు నటించారన్నారు. యశ్వంత్ నాగ్ మ్యూజిక్ అందిం చిన ఈ చిత్రం లో ఆరు పాటలను రామ్ మిర్యాల, చిత్ర, శ్రావణ భార్గవి ఆలపించారని, కెమెరా సందీప్ బద్దుల, ఎడిటింగ్ రవితేజ కూర్మన, స్టైలిష్ హారిక పొట్ట, లిరిక్స్ ఆనంద్ గుర్రం, అక్కల చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సంతోష్ ఒడ్నలా , సహ నిర్మాతలు గా కృష్ణమసునూరి, రవి వాషింగ్టన్, విజయ్ గోపు వ్యవహరించారని తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన వెంటనే రసీదు ఇవ్వాలి

- రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి బామండ్ల రవీందర్

**సూర్య గన్నేరువరం**



మండల పరిధిలోని గ్రామాల్లో ఐకేపీ, డిసిఎంఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేసిన వెంటనే రైతులకు నిర్వాహకులు రసీదు వెంటనే ఇవ్వాలని ఏ ఐ కె ఎమ్ కె ఎస్ జిల్లా అధ్యక్షుడు బామండ్ల రవీందర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదివారం జంగపల్లి, గోపాల్ పూర్,గునుకుల కొండాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతుకూలీ సంఘం నాయకులు మాచం ఆంజనేయులు తదితరులతో కలిసి సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ అమాలి , గోనె సంచులు ఖర్చులు ప్రభుత్వమే భరించాలలని, కోతలు లేకుండా తూకం వేయాలని, మరియు తూకం వేసిన 24 గంటల్లో రైతులకు డబ్బులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం రైతుల నుండి దోచుకుందని, రైతులు ఆరుగాలం కష్టపడి ఎండకు వెండి వానకు నాని చలికి వణుకుతూ చెమట చుక్కలు వడబోసుకుంటూ పంటలు పండిస్తె కొనుగోలు కేంద్రాలకు వచ్చిన తరువాత నిర్వాహకులు సంచికి రెండు కిలోలు చొప్పున క్వింటాలుకు ఐదు కిలోల చొప్పున కట్ చేస్తున్నారని , రసీదు కూడా ఇస్తలేరని,మిల్లులకు పోయినంక మిల్లర్లు తాలు మట్టి నూక దోమ చెత్త పేరుతో క్వింటలకు సుమారు 10 కిలోలు కట్ చేస్తేనే తీసుకుంటామని రైతులను బెదిరిస్తున్నారని , ఈ దోపిడీలో ప్రజాప్రతినిధులకు, నిర్వాహకులకు ,అధికారులకు మిల్లర్లకు వాటాలు ఉన్నాయని అందువల్లనే రైతులు నష్టపోతున్నారని,వెంటనే ప్రభుత్వం దృష్టి పెట్టి , కొనుగోలు కేంద్రాలను సందర్శించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సమాచార రంగంలో శాస్త్ర విజ్ఞానం తో మార్పులు

**సూర్య, హుజురాబాద్ రూరల్**




సమాజం పారిశ్రామికముగా అభివృద్ధి చెందున్న ఈ సమయంలో సమాచారం చాలా ముఖ్యమైనదని, సమాచార సేకరణ విశ్లేషణ, సమాచారాన్ని సంగ్రహముగా సాంకేతికము గా ఉపయోగించుటకు " డేటా సైన్స్, మషీన్ లర్నింగ్" ముఖ్య మైనదని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె. శంకెర్ అన్నారు. ఆదివారం సింగాపూర్ కిట్స్ సమావేశ మందిరంలో కిట్స్ సైబర్ అసోసియేషన్ ఆధర్యంలో జరిగిన రెండు రోజుల" డేటా సైన్స్ మిషీన్ లర్నింగ్" వర్క్‌షాప్ ముగింపు సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని, కొత్త ఆవిష్కరణ లకు సమాచారం గుండెకాయ వంటిదని, సమాచారాన్ని పరస్పరం పంచుకోవటము ద్వారా త్వరగా ఫలితములను పొందవచ్చునని అన్నారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ అటోమేషన్ ద్వారా పరిశ్రమల సామర్థ్యము పెరిగిందని, ఒక్క ప్రోగ్రాంతో లెక్కలేనన్ని వస్తువులను నిరంతరముగా తయారు చేయవచ్చునని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో సమాచారాన్ని క్రోడీకరించి, విశ్లేషిస్తారని అన్నారు. ఈ వర్క్ షాప్ లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి డా. క్యాప్టెన్, కె. రవీంద్ర బాబు, బ్రేన్ ఓ. విసన్, శిక్షకులు విజయ్, సురభి, కార్యక్రమ సమన్వయ కర్తలు పవన్, భారతి, విధీష, సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 న మహానీయుల జయంతోత్సవ సభ.

- ప్రచార రథం ప్రారంభించిన నాయకులు.

**సూర్య, ఇల్లంతకుంట**



ఈ నెల 25 న ఇల్లంతకుంట మండల కేంద్రం లోని వైశ్య భవనంలో నవ భారత రాజ్యాంగ నిర్మాత డా. బి ఆర్ అంబేద్కర్, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్రామ్, జ్యోతిరావు పూలే మహానీయుల జయంతోత్సవ సభను దళిత, బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టినట్లు, విజయవంతం చేయాలని కోరారు.ఆదివారం మండలం లోని పెద్ద లింగాపూర్ లో ప్రచార రథన్ని నిర్వాహక కమిటీ సభ్యులు ప్రారంభంచేశారు. ప్రచార రథం ద్వారా గ్రామ గ్రామాన సమాచారాన్ని చేరవేస్తూ, ప్రజలను చైతన్యం అయ్యేలా మహానీయులను కొనియాడే ఆడియో పాటలను విడుదల చేశారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, బిటిఎఫ్ (ఉపాధ్యాయు)రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్ లు హాజరువుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభధ్యాక్షులు సావనపల్లి రాకేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నరం నర్సయ్య, అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షులు తడకపల్లి భూమయ్య, ఎస్సి ఎస్టీ మానటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు పసుల బాలరాజ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు మంద అనీల్ కుమార్, కుర్మ లింగం, నిర్వాహకులు ఏనుగుల లింగన్న, సావనపల్లి శంకర్, గరిగే రవి, పసుల రాజు,కోలాపూర్ సత్యం, చిట్యాల సంజీత్ లు వున్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా.. జంగం అంజయ్య

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం దుండ్రాపల్లి గ్రామానికి చెందిన జంగం అంజయ్యను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ .ఇట్టి నియామక పత్రాన్ని చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జంగం అంజయ్య కు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జంగం అంజయ్య మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన బీసీ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం బోయినపల్లి మండల కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించటానికి కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కుస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏనుగుల కనుకయ్య, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోయిని ఎల్లేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగుల వంశీ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నిమ్మ వినోద్ రెడ్డి, సోషల్ మీడియా కన్వినర్ ఆకుల అజయ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులకు ఎలాంటి అసౌకర్యం కల్పించను

- సోషల్ మీడియా ద్వారా బిజెపి కన్వీనర్ మదన్మోహన్ వివరణ.

**సూర్య రాయికల్**

రాయికల్‌లో జరిగిన భారతీయ జనతా పార్టీ సమావేశంలో పాత్రికేయ మిత్రులను ఉద్దేశించి అవమానించే పరంగా మాట్లాడానని కొన్ని వార్తలు చూడడం జరిగింది,కానీ నేను నిన్న వేదిక పైనుండి పాత్రికేయ మిత్రులను ఉద్దేశించి ఎలాంటి వాఖ్య కూడా చేయలేదు అని భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం కన్వీనర్ చిలుకమర్రి మదన్మోహన్ అన్నారు.భారతీయ జనతా పార్టీ ఎదుగుదలలో పాత్రికేయుల పాత్ర ఎంత ముఖ్యమో నాకు బాగా తెలుసు నని,ముఖ్యంగా రాయికల్ లో వృత్తి పట్ల పాత్రికేయుల నిబద్దత, సమస్యలన్నీ వెలికి తీయడంలో వారి పాత్ర నాకు తెలియనిది కాదు అని బిజెపి జగిత్యాల నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మదన్మోహన్ అన్నారు.సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు సరైనవి కావని భావిస్తూ,సోషల్ మీడియా ద్వారా మీకు విజ్ఞప్తి చేస్తున్నానని,భవిష్యత్తులో కూడా నా నుండి పాత్రికేయులకు ఎలాంటి అసౌకర్యం కలగదని నేను హామీ ఇస్తున్నాను అని బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మదన్ మోహన్ సోషల్ మీడియా ద్వారా పాత్రికేయులను కోరారు.

## రోడ్డు షోను విజయవంతం చేయాలి

- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

**సూర్య మల్యాల**



కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్, కరీంనగర్ మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సోమవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో రోడ్ షోలో పాల్గొననున్నారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు రోడ్ షో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయన వెంట జెడ్పిటిసి కొండపలకల రామ్మోహన్రావు పోతారం సింగల్ విండో చైర్మన్ సాగర్ రావు నూకపల్లి సింగల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి సుభాన్ బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ తైదల శ్రీలత ముత్యంపేటమాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి బి ఆర్ఎస్ నాయకులు రౌతు రవివర్మ నలువాల సంజీవ్ కొంక నర్సయ్య పూడూరు చందు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ నాయకులవి పచ్చి అబద్ధాలు.

- కాంగ్రెస్ పార్టీ లో చేరిన బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్,వారి సతీమణి మైతాపూర్ మాజీ ఎంపీటీసీ తలారి నాగమణి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా,వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఎంపీగా తన గెలుపు కోసం కార్యకర్తలతో కలిసి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి,గ్రామ నాయకులు హనుమల్ల సత్యనారాయణ,మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి. పసుల వెంకటి.



**సూర్య, ఇల్లంతకుంట**

బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, నాయకుల మాటలు పచ్చి అబద్దాలని ప్రజలు నమ్మలేకనే కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టిన సంగతి తెలుసుకొని మాట్లాడాలని మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల వెంకటి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశ%శీ%లో మాట్లాడుతూ ట్విట్టర్ పిట్టకు ఈ వసపిట్ట తోడైయిందన్నట్లుందన్నారు. ఆంధ్రకు వెళ్లి అక్కడి మంత్రి రోజా పెట్టిన తిండికి మాట ఇచ్చివారు తెలంగాణ లో మాట్లాడడం సరి కాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన చూసి మైండ్ దొబ్బినట్టైంది కల్వకుంట్ల కుటుంబానికి కాలిన కట్టే తోడైందన్నారు.కళాకారుడు అన్ని కలల్లో లింగమాని పాట సై అంటే గడీలల్ల జోకే వ్యక్తే నన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, జిల్లా అధికార ప్రతినిధి ఎలుకపెల్లి సంపత్,ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు, అశోక్,ప్యాక్స్ మాజీ చైర్మన్ కోటేష్, కాసు పాక రమేష్, పసుల కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా నిలుస్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

- బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం
- ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని బాల్ నగర్ కు చెందిన దురుశేటి కొండయ్య గత 19ఏళ్లుగా ఉపాధి నిమిత్తం దుబాయిలో కార్మికునిగా విధులు నిర్వహిస్తూ 22 రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అక్కడి స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆసుపత్రిలో వైద్య ఖర్చులు దాదాపు రూ.35 లక్షలు కాగా ఆయన విధులు నిర్వహిస్తున్న సదరు కంపెనీ ఏమీ సాయం చేయలేదని, అక్కడున్న ప్రవాసభారతీయుల గల్ఫ్ జెఏసి, సంక్షేమ సంఘాల సహకారంతో వైద్య ఖర్చులు ఆసుపత్రి యాజమాన్యానికి చెల్లించి మృతదేహాన్ని వేములవాడ పట్టణానికి తరలించే ప్రయత్నంలో ఉన్నట్లు మృతిని సహచరులు సమాచారం అందించడం జరిగిందని, దుబాయిలో తీవ్ర వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విమానాల రాకపోకలు నిలిచిపోగా ఇంత వరకు మృతదేహం ఇంటికి చేరలేదని మృతుని భార్య పుష్పలత (53) తెలిపారు. మృతునికి ముగ్గురు ఆడపిల్లల సంతానం కాగా వారిలో ఇద్దరు వివాహితులు, మౌనిక (27) తల్లి పుష్పలతతో ఇంట్లోనే ఉంటోంది. ఆయన రాక కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఇటీవలే బ్రెయిన్ స్ట్రోకుతో తుదిశ్వాస విడిచారన్న దుర్వార్త తెలిసిందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. మృతుని భార్య పుష్పలత తమ కుటుంబాన్ని మానవతా దృక్పథంతో ఆర్థికంగా ఆదుకోవాలని కోరడంతో ట్రస్టు, ఇతర గ్రూపులలో పోస్టు చేయడంతో దాతలు స్పందించి రూ. 8 వేల వరకు విరాళాలు అందించడంతో ట్రస్టు ద్వారా కొంత కలిపి 10వేల రూపాయల చెక్కును ఆదివారం మృతిని భార్యకు అందజేయడం జరిగిందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కూతురు మౌనిక మాట్లాడుతూ మాది నిరుపేద కుటుంబం అని, ట్రస్టు ద్వారా రూ. 10వేలు అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇంకా ఎవరైనా దాతలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ట్రస్టు సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్ మాట్లాడుతూ మృతుని కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం అని, ఇంకా ఎవరైనా దాతలు స్పందించి సాయం అందించేవారు ట్రస్టు ఫొన్ పే/గూగుల్ పే నం. 89855 88060కు అందించాలని ట్రస్టు ద్వారా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్,పాత సంతోష్, పొలాస రాజేందర్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల బరిలో మాంకాళి తిరుపతి

**సూర్య, బోయినపల్లి**



గత కొన్ని రోజులుగా బహుజన్ సమాజ్ పార్టీకి దూరం ఉంటూ ప్రజాసమ స్యలపై నిరంతరం పోరాటం చేస్తూ జిల్లా వ్యాప్తంగా బిఎస్పీ లో పట్టు ఉన్న నాయకుడిగా పేరు ఉన్న బోయినపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామానికి చెందిన బహుజన నాయకుడు మాంకాళి తిరుపతి పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉండే అవకాశం ఉందని అయన అనుచరులు బోయినపల్లి లో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఎన్నికల తరువాత నుండి సైలెంట్ గా ఉన్న వారు సడన్ గా ఈ నిర్ణయం తీసుకోవడం తో మండలం లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కినట్టు అయింది.ఏది ఏమైనా మండలం లోనే కాకుండా నియోజకవర్గం లో పట్టున్నా నాయకునిగా పేరు ఉన్న మాంకాళి తిరుపతి ఎంపీ అభ్యర్థి గా పోటీ చేయడం అటు అధికార పార్టీకి గాని ఇటు ప్రతిపక్ష లకు గాని కొంత మైనస్ అయ్యే అవకాశం వుంది.గతంలో బోయినపల్లి జడ్పీటీసీ గా పోటీ చేస్తే దాదాపు గా 2000 ఓట్లు సాధించిన తిరుపతి పోటీచేయడం అన్ని పార్టీ ల నుండి కొంత ఓటు బ్యాంకు చీలే పరిస్థితి మాత్రం లేకపోలేదు. ప్రస్తుతం అయన బిఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్నారు.ఈ నెల 25 న నామినేషన్ వేయనున్నట్లు వారు తెలిపారు. నామినేషన్ కు వేలాదిగా తరలి రావాలని వారు పేర్కొన్నారు.

## ప్రభుత్వం గీతకార్మికులను ఆదుకోవాలి

- కాలిన చెట్లను సంరక్షించే మార్గాలు అన్వేశించాలి మాజీ ఎంపీ వినోద్ కుమార్
- హార్టికల్చర్ వైస్ ఛాన్సలర్ నీరజ తో మాట్లాడిన బోయినపల్లి వినోద్ కుమార్





**సూర్య, తంగళ్లపల్లి**

తాడూర్ గ్రామంలో ఎల్లమ్మ దేవాలయం వద్ద తాటివనం దగ్ధమైన ప్రదేశాన్ని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు, గీతకార్మి కులతో కలిసి పరిశీలించారు. కాలిన తాటి చెట్లను పరిశీలించి వెంటనే హార్టికల్చర్ వైస్ చాన్స్ లర్ నీరజ తో ఫోన్లో మాట్లాడుతూ కాలిన తాటి చెట్లను ఏ మేరకు రక్షించవచ్చు,వెంటనే శాస్త్రవేత్తలను పంపించి కాలిన తాటి చెట్లను పరిశీలించే విధంగా చూడాలని కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ తాటి చెట్లు దగ్ధమై గీతకార్మికుల ఉపాధి పోయిందని వెంటనే వారిని ఆదుకోవాలన్నారు.కాలిన తాటిచెట్లు వర్షాకాలంలోగా చిగురించకుంటే గతంలో నేను బీహార్ రాష్ట్రంలోని పాట్నా నుంచి పొట్టి తాటి విత్తనాలు తెప్పించి కరీంనగర్ పార్లమెంట్ పరిదిలోని గీతకార్నికులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఇప్పుడు కూడా పొట్టి తాటి విత్తనాలను నా సొంత ఖర్చులతో తీసుకురావడంతో పాటు ఒక వేళ నర్సరీలలో పొట్టి తాటి మొక్కలు దొరికిన కూడా కాలిన తాటి చెట్ల ప్రదేశంలో నాటించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, ఎంపీపీ మానస రాజు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గీతకార్మికులు పాల్గొన్నారు.

## 40, వ రోజు చేరుకున్న చలివేంద్ర కార్యక్రమం

**సూర్య, బోయినపల్లి**



బోయిన్పల్లి మండల కేంద్రంలో గత 40 రోజుల నుంచి ఎండల తీవ్రత ను దృష్టిలో పెట్టుకొని బోయిన్పల్లి మండల కేంద్రానికి వచ్చే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తాగునీరు అందించాలని ఉద్దేశంతో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలకు అనుగుణంగా, సేవా భావంతో సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో గత 40 రోజుల నుంచి చలివేంద్ర కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించడం జరుగుతుంది. ఈ చలివేంద్రం నీటి వసతిని మండల కేంద్రానికి వచ్చే గ్రామీణ ప్రజానీకం, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజానీకం ఈ చలివేంద్రం కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని మండల సిపిఎం పార్టీ శాఖ తరపున విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, నరసయ్య, పర్లపల్లి సుమన్, పెగ్గర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కలుపు మొక్కల నివారణకై అవగహన



**సూర్య,ఇల్లంతకుంట**

మండలం లోని పెద్ద లింగాపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం లో భాగంగా రైతులకు కలుపు మొక్కలు వయ్యారిభామ( పార్థీనియం హిస్టరోఫోరస్) కలుపు నిర్మూలన పై ఆదివారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు పార్టీనియం హిస్టోరోఫోరస్ స్థానికంగా గజార్ గాస్ అని పిలవబడే గ్రహాంతర కలుపు,పార్థీనియం అనేది ఒక విషపూరితమైన, హానికరమైన, సమస్యాత్మకమైన, ఉగ్రమైన కలుపు మొక్క. ఇది మానవులకు, పశువులకు తీవ్రమైన హాని కల్గిస్తుందన్నారు. కలుపు మొక్క వ్యవసాయ ఉత్పాదకత నష్టాన్ని తగ్గించడంతోపాటు చర్మ ఎలర్జీ, గవతజర్వం, మానవుల,జంతువులలో శ్వాస సమస్యలు వంటి అనేక వ్యాధుల కు ప్రసిద్ధి చెందితుందని, నిర్మూలన చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలను తీసివేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. టీ.అరుణ్ బాబు, కె.భవ్య శ్రీ, విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్షను పారదర్శకంగా నిర్వహించాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నిర్వహించనున్న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్ష కేంద్రాలను పరిమిత జిల్లాలలో నిర్వహిస్తామనడం సబబు కాదని అన్ని జిల్లా కేంద్రాలలో ఏర్పా టు చేసి టెట్ పరీక్షను పారదర్శకంగా నిర్వహించాలని బిఆర్ఎస్ రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు కంచర్ల రవి గౌడ్ కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే గొప్ప ఉద్దేశంతో గత ప్రభుత్వం ఆధ్వర్యంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖర రావు విద్యార్థులు పరీక్షల సమయంలో ఇబ్బంది పడకూడదని ప్రభుత్వ ఉద్యోగ అర్హత పరీక్షలతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువులు సాధించడంలో ఎంతో కీలకమైన టెట్ పరీక్షలను అన్ని జిల్లా కేంద్రాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు సమీప ప్రాంతాలలోనే పరీక్ష రాసుకునే వెసులుబాటు కల్పించరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని జిల్లాలలోనే టెట్ పరీక్షా కేంద్రలను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బందులు కలగజేయడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వం పునరాలోచనచేసి టెట్ పరీక్షకు సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరయ్యేలా, ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కోడం వెంకటేష,దుమల రవి,వసీం అక్రమ్, స్వామి, సమీ తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ పే చర్చ

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ చాయ్ పే చర్చ కార్యక్రమం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బర్కం వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వ హించి ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన పథకాలను, అమలవుతున్న తీరుపై చర్చించారు. అదేవిధంగా కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మలరెడ్డి,పట్టణ అధ్యక్షురాలు మాధవి, మహిళా సంఘాలు,మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాన్ని సందర్శించిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు

**సూర్య, తంగళ్లపల్లి**



మండేపల్లిలోని ప్రభుత్వ వాయువృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాలుగవ సంవత్సరం విద్యార్థులు. ఈ సందర్భంగా విద్యార్థులు వయోవృద్ధులతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకొని వారికి పండ్లు, దుప్పట్లను అందజేశారు. విద్యార్థులు రావడంతో వృద్ధులు సంతోషించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి అరుణ్ బాబు, శ్రీమతి కే భవ్య శ్రీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ సిద్దోగ మహోత్సవానికి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ కు ఆహ్వానం

**సూర్య, తంగళ్లపల్లి**



గోపాలరావు పల్లె గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 23 న జరిగే ఎల్లమ్మ సిద్ధోగ కళ్యాణ మహోత్సవానికి రావాలని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్‌కు గడ ఎల్లమ్మ పవనం అందించి ఆహ్వానించిన గౌడ కులస్తులు. గౌడ సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పోషమ్మ బోనాలు

**సూర్య, బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు .గౌడ కులస్తుల కులదైవమైన ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో భాగంగా గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి ఆదివారం పోచమ్మ బోనాలను నిర్వహించారు. మహిళలు ఉపవాసంతో ఇంటికో బోనం చొప్పున నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య శివశక్తుల కూనగల మధ్య బైండ్ల పూజారుల విన్యాసాల మధ్య పోషమ్మ తల్లి ఆలయానికి వెళ్లి పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ ఎల్లమ్మ కళ్యాణోత్సవ భాగంగా మూడు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయని ఆదివారం పోచమ్మ బోనాలతో కార్యక్రమం మొదలై మంగళవారం ఎల్లమ్మ తల్లి బోనాలు బుధవారం ఎల్లమ్మ కళ్యాణం తో ఉత్సవాలు ముగుస్తాయని అన్నారు.

# లోక కళ్యాణం కోసమే స్వామివారి కళ్యాణోత్సవ వేడుకలు

**- శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి**

**- చినజీయర్ స్వామి అధ్వర్యంలో ఆది స్వగృహంలో ఘనంగా శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం**





**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వగృహంలో ఆదివారం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళ వాయి ద్యాలు, భాజ భజంత్రీల మధ్య వేద పండితులు స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి విచ్చేసి స్వామీ వారి కళ్యాణ అనంతరం మహోత్స వంలో పాల్గొన్న భక్తులకు స్వామి చేతులమీదుగా తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం అది శ్రీనివాస్ కుటుంబ సభ్యులు స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించడం చాలా సంతోష కరమని,ఆ భగవంతుడి ఆశీస్సులతో వేములవాడ నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆశీస్సులు అందిం చారు. ఆ స్వామి వారి పేరు పైన అనేక సేవాకార్య క్రమాలు, పాఠశాలలు నిర్మించి విద్యా బోధన చేస్తున్నా మన్నారు. సుమారు వెయ్యేళ్ల క్రితమే సమసమాజ స్థాపనకు శ్రీరామానుజాచార్యులు కృషి చేసి గొప్ప సాధువుగా పేరుగాంచారని అన్నారు. శ్రీరామానుజా చార్యులు సమానత్వాన్ని ప్రబోధించిన సంఘ సంస్కర్త,తత్వవేత్త శ్రీరామానుజాచార్యులు అని అన్నారు. సేవా సంస్థ వారి అధ్వర్యంలో చదువుకున్న పిల్లలు అనేక ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఒలంపిక్స్ లో కూడా పాల్గొని భారతదేశం తరఫున ప్రాతి నిధ్యం వహించి అనేక మెడల్స్ తీసుకువచ్చారని గుర్తు చేశారు. స్వామివారి కృపతో ఉచిత వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. వేములవాడ ప్రాంతంలో ఒక గొప్ప నాయకునిగా ఆది శ్రీనివాస్ ఉన్నారని,ఆయన అధ్వర్యంలో ఈ ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలిచాల రాజేందర్ రావుతో పాటు పెద్ద ఎత్తున భక్తులు, నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ఎంపీగా ఉండి బడి తేలేదు-గుడి తేలేదు

**- బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ -ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**- తెలంగాణసమస్య లపై పార్లమెంటులో ప్రశ్నించే గొంతు ఉండాలి**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ బడి తేలేదు... గుడి తేలేదని ఐదు సంవత్సరాలు ఎంపిగా నియోజకవర్గం అభివృద్ధి మాట దేవుడెరుగు... ఆలయాల అభివృద్ధికోసం ఐదు రూపాయలు తేలేదన్నారు బిఆర్ఎస్ అభ్యర్థి బి వినోద్ కుమార్ విమర్శించారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా... ఎమ్మెల్యే గంగుల కమలాకర్... బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమారు కొత్తపల్లిలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు..ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా తీసుకోవల్సిన చర్యల పై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ .తెలంగాణకు 23 నవోదయ పాఠశాలలు రావల్సి ఉంటే... పదేళ్ళ బిజెపి పాలనలో ఒకటంటే ఒక్క నవోదయ పాఠశాలకూడా రాలేదని విమర్శించారు. నవోదయ పాఠశాల ఎందుకు తీసుకురాలేదంటూ ఓట్లకోసం వచ్చే బండిసంజయ్ ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎంపి పదవి ఏమైన బండి కోసం తీసుకువచ్చారా... ఎమ్మెల్యేగా ఓడిపోతే... ఎంపిగా పోటీ చేసేందుకు... కరీంనగర్ ఎంపి పదవి పునరావాసమా అంటూ నిలదీశారు.. బండి సంజయ్ 5 సంవత్సరాల కాలంలో ఒక్కసారైనా జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరయ్యారా..? ప్రజా సమస్యలు పట్టించుకున్నారని నిలదీశారు.. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ ...తెలంగాణ ప్రాంత హక్కుల గురించి పార్లమెంట్ లో గళమెత్తి ప్రశ్నించే గొంతుక కావాలన్నారు.. కరీంనగర్ ఎంపిగా వినోద్ కుమార్ స్మార్ట్ సిటీ... ట్రిపుల్ ఐటి తీసుకువచ్చాడన్నారు. అయితే 2019లో ఓడిపోవడంతో ట్రిపుల్ ఐటికూడా రాకుండా పోయిందన్నారు. కరీంనగర్ఎంపీ గా వినోద్ కుమార్ గెలిస్తే ఎమ్మెల్యే తాను రాష్ట్రంలో... ఎంపిగా వినోద్ కుమార్ పార్లమెంట్ లో పోరాడి .. డబుల్ ఇంజన్ లా పనిచేసి నిధులు తీసుకువస్తామన్నారు. దీంతో కరీంనగర్ అభివృద్ధి లో పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మాజీ కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్ సీనియర్ నాయకులు బండ గోపాల్ రెడ్డి కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.



# కాలిపోయిన తాటివనాలను పరిశీలించిన ఎంపీ బండి సంజయ్

**సూర్య తంగళ్లపల్లి**

తాడూరు గ్రామంలో కాలిపోయిన తాటి చెట్లను ఎంపీ బండి సంజయ్ పరిశీలించారు.గీత కార్మికులు, స్థానికులతో మాట్లాడారు.నష్టపోయిన గౌడన్నలను పరామర్శించారు.నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపోయిన గౌడన్నలను ఆదుకోవాలని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులు కష్టాలలో ఉన్నారని, వారిని ఆదుకోవాలని సోయ కూడా ప్రభుత్వానికి లేకుండా పోయిందని, ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమి కొని ఈత మొక్కలను పెంచుతామని,ఈత మొక్కల పెంపకానికి బిందు సేద్యానికి 90% సబ్సిడీ ఇస్తామని గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఏమైంది అని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు దాటింది ఒక్కటంటే ఒక్క గ్రామంలోనైనా భూమిని కేటాయించారాజ గౌడన్నలు ప్రమాదవశాత్తు చనిపోతే పైసలు ఇవ్వడం కాదు, బతికున్నప్పుడు ఉపాధిని కల్పించాలి. తెల్లవారుజామున లేచి మోదు కట్టుకొని చెట్లు ఎక్కి కళ్ళు గీస్తుంటే తాటి చెట్ల దగ్గర డ్రంక్ అండ్ డ్రైవ్ పెట్టి వేధిస్తే కల్లు తాగడానికి ఎవరు వస్తారు మద్యం షాపుల దగ్గర కమిషన్లు సంపుకుంటున్నారు, ఆరోగ్యమైన కల్లు తాగేటోళ్లను రాకుండా చేస్తారు. గీత కార్మికుల సంక్షేమం అంటే ఇదేనా, ఇప్పటికైనా గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి.జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతామని హామీ ఇచ్చారు ఏమైంది. అధికారంలోకి వచ్చాక ఆటకెక్కిస్తారు ఇచ్చిన హామీల లో ఒక్కటి అంటే ఒక్కటి కూడా అమలు చేయడం లేదు. జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టడానికి నయా పైసా ఖర్చు పెట్టాల్సిన పని లేదు. పైగా సర్వాయి పాపన్న గౌడన్నల ఆత్మగౌరవ ప్రతీక. మొగల్సును గడగడలాడించి గోల్కొండ కోటపై జెండాను రెపరెపలాడించి రాజ్యాన్ని పాలించినోడు పార్టీలు కులాల అతీతంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెడితే అందరు హర్షిస్తారు మరి ఆ పని ఎందుకు చేయడం లేదు అంటూ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఎంపీ బండి సంజయ్ వెంట సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ రాణి రుద్రమ, తంగళ్ళపల్లి మండల బిజెపి అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, ఎంపీ టీసీ రాజిరెడ్డి, సంధ వేణి రాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ కాంతుల్లో వెలిగిపోతున్న అగ్రహారం అంజన్న ఆలయం

**సూర్య వేములవాడ టౌన్**



విద్యుత్ దీపాలంకరణలతో శోభాయమానంగా విరాజిల్లు తోంది. ఆలయం చుట్టూ ఏర్పాటుచేసిన దేవతామూర్తుల విద్యుత్ దీపాల కటౌట్లు భక్తులను విశేషంగా ఆకట్టుకుం టున్నాయి. కళకళలాడుతున్న అగ్రహారం గుడి విద్యుత్ వెలుగులతో కనువిందు చేస్తోంది. ఆలయ మహాగో పురంతో పాటు ప్రాకారం, ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక విద్యుత్ అలంకరణలు, అలాగే వివిధ ప్రాంతాల్లో దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు ఏర్పాటు చేశారు. విద్యుత్ కాంతుల్లో ప్రత్యేక అందాలు సంతరించు కున్నాయి.రోడ్లకు ఇరువైపుల ఎల్ఈడీ విద్యుత్దీపాలంకరణలు ఆకట్టుకునేలా ఏర్పాటు చేశారు.



# అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్ రిమాండ్‌కి తరలింపు

**- ఐదు కిలోల గంజాయి స్వాధీనం. - మీడియా ముందు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్..**

**సూర్య వేములవాడ టౌన్**

చతిస్గఢ్ రాష్ట్రం నుండి వేములవాడకు అక్రమంగా తరలిస్తున్న ఐదు కిలోల గంజాయిని పట్టుకొని ముగ్గురిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వేములవాడ పోలీస్ స్టేషన్లో మీడియాతో మాట్లాడుతూ గంజాయి వల్ల యువకుల జీవితం సమూ లంగా నాశనమయ్యే ప్రమాదం ఉందని ఛత్తీస్గఢ్ నుండి వేములవా డకు గంజాయి తీసుకువచ్చి విక్రయిస్తున్న వికాస్ కుమార్, అనుపం దాస్, నరేందర్, లను అరెస్టు చేసి వారి దగ్గర నుండి ఐదు కిలోలకు పైగా గంజాయిని స్వాధీనం పరుచుకున్నట్లు ఆయన చెప్పారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వికాస్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మైనర్ల ద్వారా ఒడిశా రాష్ట్రం నుండి 5 కిలోల గంజాయిని తెప్పించి జగదల్పూర్ లో కలుసుకొని ఆ గంజాయితో సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్మి సులభంగా డబ్బులు సంపాదిం చాలనే ఉద్దేశ్యంతో జగధల్పూర్ నుండి ట్రావెల్స్ బస్సు ద్వారా కరీంనగర్ కి అక్కడ నుండి బస్సు లో వేములవాడకు వచ్చి వేములవాడ చింతల తానా శివారుకి వస్తున్నారనే నమ్మదగిన సమాచా రం మేరకు శనివారం రోజున సాయంత్రం 5 గంటలకి చింతల తానా శివారు RTC బస్ డిపో దగ్గర లో ఆ ముగ్గురిని వేములవాడ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని వారిని విచారించగా వికాస్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మైనర్ వ్యక్తుల ద్వారా గంజాయిని జగదల్ పూర్ కి తెప్పించి అక్కడి నుండి ముగ్గురూ కలిసి వేములవాడ వచ్చి ఇక్కడ వివిధ ప్రాంతాల్లో గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్ముతామని చెప్పాగా వారి వద్ద నుండి 5 కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకొని అరెస్టుచేసి ఈ రోజు రిమాండ్ కి తరలించడం జరిగింది అని ఎస్పీ గారు తెలిపారు.. గంజాయి నిందితులను పట్టుకోవ డంలో ప్రతిభ కనబరచిన ఐడి పార్టీ కానిస్టేబుల్స్ సమీ, గోపాల్, శ్రీనివాస్, ఎస్ఐ అంజయ్య, సీఐ శ్రీనివాస్ లను ఎస్పీ గారు అభినందించి రివార్డ్ లు అందించారు.

జిల్లాలో గంజాయి , మతుపదార్థాల నిర్ములానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఈ సంవత్సరం జిల్లాలో అక్రమ గంజాయి కి సంబంధించిన 14 కేసులు నమోదు చేసి 39 మందిని అరెస్ట్ చేసి సుమారుగా ఐదు కిలోల గంజాయి స్వాధీనం చేయడం జరిగిందని, తరచుగా జిల్లాలో అక్రమ గంజాయి రవాణాకు పాల్పడితే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ గారు హెచ్చరిం చారు.



జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం అందివ్వండి.

దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నెట్టేసుకుంటున్నారని,అట్టి యువత భవిష్యత్ కాపాడే బాధ్యత మన అందరిపై ఉన్నదని,జిల్లా పరిధిలో గంజాయి మత్తు పదార్థాలకు సంబంధిం చిన సమాచారం మెసేజ్ యూవర్ ఎస్పీ నెంబర్ 630-392-2572 కు లేదా డయల్100 కి సమాచారం అందించి, గంజాయి ,మత్తు పధార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వా మ్యంమై గంజాయి రహిత జిల్లాగా మార్చాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఎస్పీ గారి వెంట వేములవాడ ఇంచార్జ్ సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అంజయ్య, సిబ్బంది ఉన్నారు.

# కార్మిక పక్షపాతి దివంగత నేత కాకా మనవడే గడ్డం వంశీకృష్ణ

## - కార్మిక నాయకుడిగా ఎదగబోయే వంశీకృష్ణ ఆశీర్వదించండి

## - రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే వంశీకృష్ణ ను ఎంపీగా గెలిపించుకోవాలి

## - రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**సూర్య-గోదావరిఖని:**

పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలు మెచ్చిన దివంగత నేత కాకా వెంకటస్వామి కార్మిక పక్షపాతి గా తన చివరి శ్వాస వరకు జీవించారని, ఆయన మనవడు వంశీకృష్ణ సైతం కార్మికుల కోసం పనిచేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారని రాబోయే ఎన్నికల్లో ఆయనను ఎంపీగా గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేటు గార్డెన్స్ లో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టీయుసి) మహాసభ, పెద్దపల్లి పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం ఆ యూనియన్ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఐఎన్ టీయుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి హాజరుకాగా అతిథిగా మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించిన కాకా కుటుంబం మొదటినుంచి కార్మిక పక్షపాతిగా వస్తోందని, కాకా ఇద్దరు కుమారుల్లో వినోద్ ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కార్మిక మంత్రిగా పనిచేశారని, మరో తనయుడు వివేక్ సైతం ఎంపీగా పనిచేసి కార్మిక వర్గానికి ఎనలేని సేవలు అందించారని వివరించారు. సింగరేణి సంస్థ నష్టల బారినపడి మూసివేత దిశకు చేరుకున్న సమయంలో కాకా వెంకటస్వామి బోర్డ్ ఫర్ ఇండస్ట్రియల్ అండ్ ఫైనాన్షియల్ రీకన్‌స్ట్రక్షన్ (బిఐఎఫ్ఆర్) ద్వారా సంస్థను రక్షించడం జరిగిందని గుర్తు చేశారు. యువ పారిశ్రామికవేత్త అయిన వంశీకృష్ణ ఇప్పటికే ఒక ఇండస్ట్రీని స్థాపించి 500 మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నారని, కార్మికుల సమస్యలపై అవగాహన ఉన్న ఆయనకు ఒక సంస్థను ఏ విధంగా కాపాడాలి, కార్మికుల హక్కులను, సదుపాయాలను ఏ విధంగా సాధించాలి అనే వాటిపై అవగాహన ఉంటుందని, అవసరమైతే వినోద్, వివేక్ ద్వారా కార్మికులకు సంబంధించిన మరిన్ని విషయాలను తెలుసుకొని భవిష్యత్తులో ఒక గొప్ప కార్మిక నేతగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి సంస్థలో కొత్త బొగ్గు బావులు రావడంతో పాటు కార్మికుల సంఖ్య కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఇది జరగాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావాల్సి ఉంటుందని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే సింగరేణి కార్మికుల సమస్యలతో పాటు నిరుపేద ప్రజల సమస్యలు సైతం పరిష్కరించబడుతాయని, రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే ఎంపీగా వంశీకృష్ణను గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు జూన్ 6 తర్వాత రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటగా రామగుండం నుండే కార్మికుల సొంత ఇంటి కలను నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడుతూ కార్మికుల హక్కుల సాధన, సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని, కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో కూడా ప్రత్యేక చొరవ తీసుకొని వారికి చట్టబద్ధమైన వేతనాలు సదుపాయాలు కూడా కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇంకా ఈ సభలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్ రావు, కోల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, వివేక్ వెంకటస్వామి, ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఐఎన్ టీయుసి సీనియర్ నేత బాబర్ సలీం పాషా, సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ముఖ్య నాయకులు నరసింహ రెడ్డి, పి.ధర్మపురి, సమ్మయ్య, వికాస్ కుమార్ యాదవ్ , ఎండి.అక్రం, అక్బర్ అలీ, సదానందం, బేబీ శ్రీను, టైసన్ శ్రీను, పోచయ్య, సత్యనారాయణ రెడ్డి , రవీందర్ రెడ్డి తదితరులతో పాటు సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలకు చెందిన ఆ యూనియన్ ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జోహార్ ఇల్లందుల శాంతయ్య

## - పార్థివ దేహాన్ని వైద్య కళాశాలకు అప్పగించిన కుటుంబ సభ్యులు.

## - అభినందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామానికి చెందిన ఇల్లందుల శాంతయ్య గౌడ్ ఈనెల 11న మృతి చెందారు. ఆయన బంధువులు, కుటుంబ సభ్యులు పార్థివ దేహాన్ని ప్రైవేటు వైద్య కళాశాలకు అప్పగించడం ఎంతో అభినందనీయమని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సదాశయా ఫౌండేషన్ సభ్యులు శాంతయ్య కుటుంబ సభ్యులను సంప్రదించి దేహ దానంపై అవగాహన కల్పించి శాంతయ్య దేహాన్ని ప్రతిమ కళాశాలకు దానం చేసే విధంగా ప్రోత్సహించడం ఎంతో సంతోషదాయకమన్నారు. శాంతయ్య దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ సందర్భంగా శాంతయ్యను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి కలగాలని, సంతాపము తెలిపి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శాంతయ్య కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే విజయ రమణారావు అభినందించి శాలువాలతో సత్కరించారు. సమాజ హితాన్ని కోరి వెలకట్టలేని శరీరాన్ని మరణాంతరం మట్టిలో వృధా పోకుండా దేహ దానం చేసి వైద్య విద్యార్థుల పరిశోధనకు తోడ్పడిన శాంతయ్య కుటుంబ సభ్యులకు సహకరించిన బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. పందిళ్ళ గ్రామంలో దేహ దానం చేసి ఆదర్శంగా నిలిచేందుకు కృషిచేసిన సదా చేయ ఫౌండేషన్ సభ్యులు అదేవిధంగా నేత్ర దేహ దానాలపై



ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, పందిళ్ళ ఎంపీటీసీ రావి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవెన సదయ్య, పందిళ్ల మాజీ సర్పంచ్ అటికం శంకర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఇల్లందుల రమేష్ గౌడ్, శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్,గ్రామ శాఖ అధ్యక్షుడు కందుల ఉదయ్, నాయకులు నవీన్ ,రమేష్, సంపత్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.





# మేడే ను విజయవంతం చేయండి

**సూర్య సిరిసిల్ల టౌన్**

జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ప్రపంచ కార్మిక హక్కుల పోరాట దినోత్సవ 138 వ మేడే కరపత్రాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి,కార్యదర్శి కోడం రమణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక చట్టాల హక్కుల సాధన కొరకు,వెట్టి చాకిరీ విముక్తి కొరకు పని చేసే సమయాన్ని తగ్గించాలని 1886 లో కార్మిక వర్గం సాగించిన వీరోచిత పోరాటంలో ఆరుగురు కార్మికులు తమ రక్తం చిందించి అమరులైన సందర్భంగా కార్మిక వర్గానికి కొన్ని హక్కులు దక్కాయని అమరుల త్యాగాల సాక్షిగా మే 1న ప్రపంచవ్యాప్తంగా శ్రామిక వర్గం,కష్ట జీవిలందరూ కార్మిక హక్కుల పోరాట దినోత్సవం మేడేను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా మార్చిందని, కార్మికులను మళ్లీ బానిసత్వంలోకి నెట్టే విధానాలను అవలంబిస్తుందని అన్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కులను కాపాడుకోవడం కోసం సిద్ధం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. మేడే కార్యక్రమంలో జిల్లాలోని కార్మిక వర్గ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మూశం రమేష్,సూరం పద్మ, అన్నల్దాస్ గణేష్,నక్క దేవదాస్,సిరిమల్ల సత్యం, సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కమీషనరేట్ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



లోకసభ ఎన్నికల కోడ్ ప్రకటించబడి, మే నెల 13వ తేదీన ఎన్నికలు ఉన్నందున, ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉంటారని, కరీంనగర్ కమీషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ఎటువంటి ఫిర్యాదులు స్వీకరించబడవని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిబంధనలు రేపటి నుండే అనగా తేదీ 22 ఏప్రిల్ 2024 రోజు నుండే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఎన్నికలు ముగిసిన అనంతరం అనగా మే 14 వ తేదీ నుండి కమీషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ఫిర్యాదుల స్వీకరణ యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఇట్టి విషయాన్నీ ప్రజలు గమనించి, సహకరించగలరని విజ్ఞప్తి చేసారు.

# టెట్ పరీక్షను పారదర్శకంగా నిర్వహించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో నిర్వహించనున్న టీచర్ ఎలిజిబి లిటీ టెస్ట్ పరీక్ష కేంద్రాలను పరిమిత జిల్లాలలో నిర్వహిస్తా మనడం సబబు కాదని అన్ని జిల్లా కేంద్రాలలో ఏర్పా టు చేసి టెట్ పరీక్షను పారదర్శకంగా నిర్వహించాలని బిఆర్ఎస్ రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు కంచర్ల రవి గౌడ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే గొప్ప ఉద్దేశంతో గత ప్రభుత్వం ఆధ్వర్యంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖర రావు విద్యార్థులు పరీక్షల సమయంలో ఇబ్బంది పడకూడదని ప్రభుత్వ ఉద్యోగ అర్హత పరీక్షలతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువులు సాధించ డంలో ఎంతో కీలకమైన టెట్ పరీక్షలను అన్ని జిల్లా కేంద్రాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు సమీప ప్రాంతాలలోనే పరీక్ష రాసుకునే వెసులుబాటు కల్పించరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని జిల్లాలలోనే టెట్ పరీక్షా కేంద్రలను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బందులు కలగజేయడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వం పునరాలోచనచేసి టెట్ పరీక్షకు సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరయ్యేలా, ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కోడం వెంకటేష,దుమల రవి,వసీం అక్రమ్, స్వామి, సమీ తదితరులు పాల్గొన్నారు.